# ఎండా గొడుగు

రచన:
శ్రీ బులుసు జీ. ప్రకాశ్

అఖిలభారత నాస్తిక పరిషత్ సభను ప్రారంభిస్తూ కనకచేలారావు అన్నాడు:

'నాస్తిక సోదర సోదరీమణులారా! మనం ఇన్నాళ్ళూ, దేవుడు దేవుడంటూ దేవులాడుతూ వచ్చాం. పురాణాలూ, వేదాలూ, దేవుని గురించే చెప్పాయి. అవిచదివాము. నమ్మాము. కాని అవన్నీ నిష్ప్రయోజనమని మనం ఈనాడు గుర్తించక తప్పదు. ఉదాహరణకు మణిపూసల్లాంటి విషయాలు చూడండి.

-కైలాస శిఖరం అనాదినుంచీ ఎంత ప్రాముఖ్యమో చూడండి. రజతాద్రి, అన్నారు మహాభాగులెందరో. అంబరచుంబితమని కవిపుంగవులు వర్ణించారు. సర్వసంగపరిత్యాగులైన యోగులు తపస్సు చేసిన మహా పవిత్ర స్థలమన్నారు కొందరు, నిఖిలలోకజననిభవానికి తండ్రి అన్నారు మరికొందరు. ఇన్నిటికీ మించిన గొప్పవిషయం: సకల చరాచర సృష్టికర్త అయిన శ్రీ శంకరస్వామి నివాస స్థలం అది.

-ఇంతగొప్ప ఉదగ్రశిఖరాగ్రాన్నీ టెన్సింగ్ ప్రముఖులు ఇట్టే అధిరోహించారు! వేదాలకు సైతం దుర్లభుడయిన పరమశివుడు పట్టుబడ్డాడు.

-ఇంకా రష్యావాళ్ళు చేసిన ఘనకార్యం చూడండి. టెన్సింగ్ ప్రముఖులు పరమశివుని పట్టుకుంటే, అతని జటాజూటంలోని చంద్రుణ్ని పట్టారు వీరు. గరళగ్రీవునికి చల్లదనాన్నిచ్చే జాబిల్లి, సకలదేవతావరనరవంద్యుడైన చంద్రభగవానుడు రష్యా దేశస్థులకు పట్టుబడ్డాడు.

-మానవుడు కేవలం బుద్ధిబలంవల్లనే మానవాతీతుల్ని కూడా లోంగదీసుకొంటున్నాడు. అయినప్పుడు మనం దేవుడు దేవుడంటూ పూజించవలసిన అవసరమేమిటి? మానవుడు తనకుతానై ఘనకార్యాలను సాధించడమేమిటి, అంతా భగవంతునిదయ అని ఆ ఘనత దేవుడికి ఆపాదించడమేమిటి? కనుక మనం నాస్తిక వాదాన్ని పూర్తిగా బలపరచాలి. బోలో నాస్తికత్వానికి...జై!'

అఖిలభారత ఆస్తిక పరిషత్ సభను ప్రారంభిస్తూ అదే కనకచేలారావు భక్తిని గూర్చి ఉపన్యసిస్తూ అన్నాడు.

'ఆస్తిక మహాశయులారా! దైవానుగ్రహం లేనిదే మనం ఒక్కక్షణమైనా జీవించలేము. శివుని ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదు. మనం ఏ పని చేసినా దేవునికోసమే. దేవుని గురించే ప్రహ్లాదునివంటి భక్తాగ్రేసరులు దైవప్రార్థన చేసే ముక్తి పొందారు. 'శ్రవణం కీర్త విష్ణోః స్మరణం పాదసేవనం, అర్చనం వందనందాస్యం సఖ్యమాత్మనివేదమ్' ఈ నవవిధ భక్తులలో ఏదో ఒకవిధానం ద్వారా భక్తిచేసే భగవంతుని అనుగ్రహానికి పాత్రులుకండి.

-కొందరు నాస్తిక వాదులంటూంటారు- 'టెన్సింగ్ ప్రముఖులు కైలాస శిఖరం అధిరోహించి శంకరస్వామిని పట్టుకున్నారు. రష్యా

వాళ్ళు శంకరస్వామి నెత్తిపై ఉన్న చంద్రుడినే పట్టుకున్నారు' అని అవి శుద్ధ తెలివితక్కువ కబుర్లు. పరిశుద్ధాంతఃకరణ లేనిదే భగవంతుడెన్నడూ లభ్యుడు కాడు. ఉదాహరణ తీసుకోండి: భగవానుడు సర్వాంతర్యామి కదా? అయినప్పుడు మనకు ప్రతిస్థలంలోనూ ఇక్కడ ఎప్పుడూ కానవస్తున్నాడా? ఎవరో భక్తులకే దర్శనం ఇస్తున్నాడు. అదే రీతిగా టెన్సింగ్ ప్రముఖులు కైలాసశిఖరం అధిరోహించినంతలోనీ, రష్యావాళ్ళు చంద్రుని, లోబరుచుకున్నంతలోనీ, భగవంతుడు లొంగిపోయాడనుకోడం శుద్ధ అవివేకం! నిష్కల్మషభక్తి లేనిదే భగవంతుడెన్నడూ, ఎక్కడా, ఎవ్వరికీ దర్శనం ఇవ్వడు! కనక మనమంతా ఆస్తిక వాదన్నే బలపరచాలి. బోలో శ్రీరామచంద్రజీకి...జై!!'







హరి; గిరి:—అమావాస్య మేష్టారిని చూస్తే, నాకు భయంరా.

గిరి; —ఇంకా నయం, నీకు చూస్తే భయంగానీ, నాకు ఆ పేరు వింటేనే భయంరా.

హరి:—అల్లాగైతే నువ్వు చెవులు మూసుకో, నేను కండ్లు మూసుకుంటా,

వేగి భద్రాచలము
విశాఖపట్నము.

* * +

ఒకరు:—(ట్రయినులో) ఏమండోయ్. ఎప్పుడూ ఎక్కంది సెకండుక్లాసు ఎక్కారే!

రెండో ఆయన:—నేను బాకీ ఉన్న వాళ్ళంతా మూడో-క్లాసులో ఉన్నారండి.

తో॥ సీతారామకృష్ణారావు
భీమసింగి.

* * *

వెంకన్న: ఏమయ్యా నీవు పెంచుతోన్న కుక్క నా కాలిని కొరికేసింది.

బుచ్చన్న: మీరు చెప్పేది చాలా ఆశ్చర్యంగా వుందే! ఇంత చిన్న కుక్క కాలినికాకపోతే, మెడను కొరుకుతుందా?

చిన్నంరాజు
నందివాడ.

* * *

ఇన్‌స్పెక్టర్: ఏమండీ మేష్టారు మీరు టీచింగు నోట్సు వ్రాయలేదు కారణం?

మేష్టరు: మీరు యీ నెలలో వస్తారనుకోలేదండీ.

ఏ. ఎన్. వి. రామచంద్రరావు
మచిలీపట్నం.